హృదయపూర్వకమైన సంక్రాంతి అభినందనలు



ఏజంట్లు: హైదర్ అండ్ కో.,
తూ. వ. గోదావరి జిల్లాలు.

BCM
ఎలాస్టిక్
మాంటిల్సు
ఉపయోగించండి.

శ్రేష్ఠమైన రకం,
తక్కువ ధర,
చిన్న కాలం మన్నుతుంది, గ్యారంటీకలదు.
తయారు చేయువారు:
బెంగుళూరు కెమికల్
ఈశ్వరం, బెంగుళూరు-3.

ఎలెక్ట్రిక్ & రేడియో గైడ్

రు 25/- లో రేడియో తయారు చేసుకొని, మరమ్మతు, వైరింగ్ తదితర ఎలెక్ట్రికల్ మెకానిజం అంతా 108 చిత్రముల సహాయంతో నేర్చుకొనండి. ధర రు. 4/-. వైరింగ్ అండ్ కటింగ్ (నవీనతంగా) రు. 4/-. సబ్బులు తయారీ రు. 3/-. ఫొటోగ్రఫీ రు. 3/-. ఒక నెలలో హిందీ నేర్చుకోండి. రు. 4/- వి. పి. చార్జి ఒక్కొక్క పుస్తకానికి రు. 1/- అదనం.
జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను
EVERGREEN TRADERS, (2)
KHURJA (City).

తియ్యని చెరుకు, తియ్యని తలపు

అమ్మాయి వస్తుందని....

సంక్రాంతి కథ....

వసారాలో కూర్చొని వంకాయలు తరుగుతున్న వెంకాయమ్మకు మునగచెట్టుమీద కూర్చొని "కా", "కా" అని విరామంలేకుండా అరుస్తున్న కాకిమీద విశేషమైన విసుగు కలిగింది. ఆ విసుగుమీద అనేక ఆలోచనలు పరుగెత్తాయి.

వచ్చే దీపావళికి సరిగ్గా రెండు సంవత్సరాలవుతుంది కూతురు సావిత్రి పుట్టినింటికి వచ్చి. ఆ రావడం గూడా 'వచ్చింది, పోయింది' అన్నట్లు సామెతలో రెండు రోజులుండి వెళ్లింది గానీ, తీరిగ్గా, ముచ్చటగా పదిరోజుల పాటైనా ఇక్కడ ఉంచుకోగలిగామా.....ఎంత గారాబంగా పెంచాను! చిన్నప్పట్నుంచీ దానికి ఒక వస్తువు లేదనేదన్నా. సిల్కు పావడలు, వరికిణీలు, పెద్దమ్మాయైన తర్వాత కొత్తరకాల చీరలు—ఏవంటే అవి దానికి కొనిచ్చేదాన్ని. ఇంటిగొడవ లెన్ని వుండినా, మనస్సులో దిగుళ్లు ఎన్ని వుండినా దాని ముఖం, కలకలలాడే ముఖం చూస్తే చాలు, మనస్సు నిమ్మళించేది!..... సంపకాలప్పుడు నన్ను వదలలేక ఎంత పెద్దగా ఏడ్చింది పాపం! ఆ దిగులుచేతనేకదా పెండ్లయిన ఏడాదివరకు మనిషి సగమైపోయింది....బియ్యే పదివి గవర్నమెంటు ఉద్యోగంలో వున్నాడే ఏదో మన అమ్మాయి జీవితం కాలవగట్టుమీద గడ్డి పరకే పచ్చగా ఉంటుందిగదా అని ఎంతో ఆశతో యిచ్చి పెండ్లిచేసిపెట్టాం. తీరా చూడబోతే దీనిగతి యిలా అఘోరిస్తూ వుంది. ఈ అల్లుడుగారికి అదేమి పెట్టుపరమ్మా! పుట్టినింటిలో తన మనవాళ్లతో నాలుగు రోజులుండి రావాలని పెట్టమంటే ఇష్టంలేక చదివి ముఖం మాడ్చుకొని పోతున్నావు? మా అమ్మాయి వస్తుందని నీ కంత కష్టంగా వుందా? నీ వేం కష్టపడక్కరలేదమ్మా, ఏదో నే నున్నంతవరకు దానికి రావాలని వుంటుంది, వస్తుంది....."

"ఇప్పుడు నే నేమన్నానండీ? చదవమన్నారు, చదివాను. ఇక్కడ వంటపని ఎవరు చేస్తారని? అన్యాయంగా నా కడుపు మంట పెట్టుకుంటా రెందుకండీ."

"అహా! నీ కడుపుమంట పెట్టుకొంటా చేమిటీ?.....అవును, నిన్ను తిట్టిపొయ్యడమేగా నా పని..... ప్రత్యక్షంగా నీ కుళ్లు చూపిస్తూ నా కేం తెలీదంటావా? నే నుండగానే నువ్విలా వుంటే మరి నా తర్వాత మా అమ్మాయి పుట్టినిల్లు మరిచిపోవలసిందేగదూ?"

"నాకేం కుళ్లండీ! నేను అనవసరంగా మాటలు పడేదాన్నిగాను. ఇదేం ఖర్మ. మీ అమ్మాయిగారు వస్తే నా కేం? వస్తూంటే నేను వద్దన్నానా?"

"ఆ! ఏమన్నావు? దానికి ఇక్కడికి వచ్చే భాగ్యం లేదని ఎత్తిపొడుస్తున్నావుగదూ! అవును, అవును. మేము గూడ అందరు ఉన్నట్లుంటే నీకూ తెలుస్తుంది కష్ట సుఖాలు! అప్పుడు ఎత్తిపొడిచేదానివి నువ్వు గూడా!...."

"ఏమండోయ్ వెంకాయమ్మగారూ! వీం జరిగిం దేమిటండీ?" అని ప్రక్కింటి సుబ్బలక్ష్మమ్మ యుద్ధరంగంలోనికి ప్రవేశించింది. రెండు పార్టీల కలహాలకు తీర్పు చెప్పేవారు తెలివైనవారైతే ఇద్దరిని తాత్కాలికంగా శాంతపరచి, ఇద్దరి వాదాలను వ్యతిరేకించక, తగిలీ తగలక తప్పించుకొని ఇరు పార్టీల మెప్పును సంపాదిస్తారు. లౌకికం లేని తీర్పరియైతే ఇరు పార్టీలవద్ద చీవాట్లు తినగల అపాయ పరిస్థితులు రావచ్చును. కాని సుబ్బలక్ష్మమ్మ మధ్యవర్తిగా అద్వితీయురాలు. వెంకాయమ్మకు, కోడలు కామేశ్వరికి జరిగే కలహాలు తీర్పు చెప్పడం ఈమెకు దినచర్య.

"చూడండి సుబ్బలక్ష్మమ్మగారూ! ఇంత కాలానికి మా అమ్మాయి సావిత్రి ఇవ్వాళ అదీ, దాని పెనిమిటీ వచ్చేట్టుగా ఉత్తరం ముక్క వచ్చింది. కాస్త చదువమ్మా అంటే మూతి మాడ్చుకొని చదువుతుందమ్మా! 'ఏమే' అంటే 'మీ అమ్మాయివస్తే నాకేం, రాకపోతే నాకేం' అని ఇంకా అలక్ష్యంగా మాట్లాడుతుందండీ" అని వెంకాయమ్మ ఫిర్యాదు చేయడం, కోడలు కామేశ్వరి వంట గదిలో తిరగపాతల సుయ్ ధ్వనులలో మేళవించి తా నేదో బుస కొట్టడం, ప్రక్కింటి సుబ్బలక్ష్మమ్మ చూచింది. వెల్లగా, చల్లగా ఎవరికీ బాధలేకుండా పరిష్కారం చేసి; ఇద్దరి మెప్పును (దయను) సంపాదించింది. అత్తగారి నడిగి అరటికాయలు నాలుగు, కోడలి నడిగి కాకరకాయలు కొన్ని స్వీకరించి జారుకొన్నది.

"వెధవ కైళ్లు ఎంత ఆలస్యంగావస్తుంటాయ్! ఆరుగంటలు కొట్టి ఆరగంటయింది. ఇంకా రాలేదేం?.....ఏవో వస్తూన్నయి జట్కాలు, ఈ వీధిలోనే వెళ్తున్నాయి, వీళ్లు వెనుక వస్తూంటారు. అమ్మాయిని తపారి ఏమైనా అల్లుడుగారితో చెప్పి ఒక నెల రోజు ఉంచుకోవాలి....." ఇలాగా ఆలోచించుకొంటూవుంది వెంకాయమ్మ వాకిట్లో నిల్చుని. "వెంకాయమ్మగారూ" అంటూ వచ్చి, ఆ తియ్యని అనుభూతిని పాడుచేసి, పాపం అంటగట్టుకొంది సుబ్బలక్ష్మమ్మ.

"ఏమండీ! సావిత్రి, దాని పెనిమిటీ వచ్చారా? ఇంకా రాలేదూ? మా అమ్మాయి, అల్లుడు అనుకోకుండా దిగబడ్డారండీ! ఉత్తరం ముక్క వస్తున్నట్లు రాశారట. మరి మా కంటబడే! "ఏదీ మీ అమ్మాయి వ్రాసిన ఉత్తర మిలా యివ్వండీ" అని వెంకాయమ్మ ప్రేమతో దాచుకున్న ఉత్తరంతీసి చదువుకొంది.

శ్రీ
కనమలూరు విశ్వనాథం

దానికీ అభిలాష వుంటుందిగదా అని భార్యను పంపుతాడా? 'పిలు లేదు, తీరిక లేదు, మీవాళ్ల కంత ప్రేమ అభిమానం ఉంటే నిన్ను వచ్చి తీసికెళ్లకూడదూ' అని దాన్ని చేవుకుతింటాడట! ఇదంతా వాళ్ల వాళ్ల ప్రారబ్ధం. మామిడి చెట్టని నీళ్లుపోసి పెంచితే, వేపచెట్టు తయారైంది.... "పోస్ట్" అనే ధ్వని వెంకాయమ్మ ఆలోచనా పరంపరలను త్రెంచివేసింది.

వెంకాయమ్మ గూడ చిన్నతనంలో కుమారీ శతకంవరకు చదువుకొన్నదే. అయినా ఈ చదువు ఎలబెట్టుకోవడానికి అవకాశాలు సరిగ్గా ఉండాలిగదా. పాపం, ఆమెకు ఎన్ని గొడవలు! పిల్లల కనడం, వాళ్లని పెంచడం, పెళ్లిళ్లు చేయడం, వచ్చిన కోడలితో పేగడం, పేధించడం—అబ్బ! ఒకటొ తేగదా. ఈ యాతిబాధల వల్ల ఆమె చదువు నన్నగిల్లి ఇప్పటికి పెద్ద అచ్చు అక్షరాల వరకు వచ్చింది! మరీ యీకాలం జిలుగు వ్రాతలు చదవడం ప్రయత్నించి అవమానపడడం ఆమెకు ఇష్టంలేదు. అందుచేత భీకరంగా పెద్ద తరహాలో ఉత్తరాలు చదవడం కోడలు కామేశ్వరికి అంటగట్టుతుంది.

"కామేశ్వరీ! ఈ ఉత్తరం కాస్త చదువు."

ఉత్తరాలు ప్రాణంలేని వస్తువులైనా నిజంగా మనుషులకు ఉత్సాహ మిస్తాయి. ఎంత అవసరమైన పని గొడవలలో వున్నా 'ఉత్తరం వచ్చింది' అని వినగానే ఆ పనులన్నీ ఆపి ఉత్సాహంతో చదువుకొంటాం. మరీ పుత్తమ రకానికి చెందిన ఉత్తరా లున్నాయి. అంటే మరింత ఉత్సాహం, సంతోషం కలిగించేవన్నమాట. ఉదాహరణంగా, భార్యాభర్తల ఉత్తరాలు, తల్లిగారి వైపునుండి ఒక యింటి కోడలికి వచ్చిన పుత్తరాలు, ఆప్తుల నుండి జైలులో వున్నవారికి వచ్చేవి. ఇలాగే అధమశ్రేణికి చెందిన ఉత్తరాలు గూడ వున్నాయి (చదువుకొన్న తర్వాత). పై ఆఫీసరునుండి క్రింది ఆఫీసరుకి వచ్చే ఉత్తరాలు, కోడలు పుట్టినింటిలో నున్నప్పుడు వెంటనే సంపవలసినదిగా అత్తగారి యింటినుండి వచ్చే ఉత్తరాలు మొదలైనవి.

వంటపనితో నిమగ్నురాలైవున్న కోడలు ఉత్తమజాతికి చెందిన ఉత్తరమని ఆశతో వచ్చి అందుకొన్నది. ఎంత నిరాశ! వెధవ ఉత్తరం అధమాధమమైనది. ముఖం ముడుచుకొని, "మీ అమ్మాయి, అల్లుడుగారు ఇవ్వాళ సాయంత్రం వస్తారటండీ!" అని టూకీగా చదివి, అత్తగారికి ఉత్తరమిచ్చి విసురుగా వెళ్లింది.

ఆలిండియా రేడియోలో టూకీగా వార్తల పరి ఈ వార్త టూకీగా వున్నా వెంకాయమ్మకు బహ్రక్రేప్ తిన్నట్లయింది. అందులో ఇంతేసేపూ అమ్మాయిని గురించే యోచిస్తూ వుండడం. ఈ ఉత్తరం రావడం ఆమెకు అమిత సంతోషం కలిగింది. ఈ సంతోషంతో గూడ కోపం వచ్చింది. కోడలు ముఖం ముడుచుకోవడం చూచి, కాలిన రాతిబండమీద కూచున్నంత బాధ కలిగిం దామెకు.

"ఏమంటే, నీకు కుళ్లు? ఉత్తరం చదివి వినిపించి